తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 19-05-2025
పేజీ :-20

# కుంట భూమి మాదే..కాదు మాదే

- ఇరువర్గాల మధ్య కుంట భూమి లొల్లి
- ధర్మారం గ్రామంలో తెరపైకి వడ్లవాణి కుంట బాగోతం
- అధికారులకు ఫిర్యాదు చేసిన వైనం
- అయినా భూ సమస్య పరిష్కారం కాలేదంటూ వాదన
- చేతులు మారిన అసైన్డ్ భూములు
- గ్రామస్తుల ఆరోపణలు

2లో



# ఇందిరా సౌర గిరి జల వికాసం తో గిరిజనుల కల సాకారం

## మంత్రి జూపల్లి కృష్ణారావ్



**నాగర్ కర్నూల్, మే 18 ప్రజా జ్యోతి:** శతాబ్దాల కాలం నుండి అడవులను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధి తోడ్పాటు కల ఇందిరా సౌర గిరి జల వికాసంతో సహకారం కానుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభిస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ,జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ లతో కలిసి ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు బహిరంగ సభ,ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు,ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాట్లను,హెలిపాడు నిర్మాణ పనులను,మీడియా పాయింట్ ఏర్పాట్లు,బారీ కెడింగ్,బందోబస్తు అంశాలను ముఖ్యమంత్రి భద్రత

మిగతా 2లో



# అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం

అగ్నిప్రమాదంలో చిన్నారులు సైతం చనిపోవడం చాలా బాధాకరం

రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూస్తాం

ఉప్పర్ పల్లి లో మృతదేహాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చినమంత్రి శ్రీధర్ బాబు

2లో



# కుంట భూమి మాదే..కాదు మాదే

**జగదేవపూర్: మే18(ప్రజాజ్యోతి) :** ఆ కుంట భూమి మా తాతల తరం నాటిది..మాకున్న పట్టా భూమిలో కొంతభాగం కుంటకు వదులుకున్నాం..ప్రస్తుతం కుంట అనవాళ్లు లేకుండా దొంగ పట్టా చేసుకున్నారని ఓ వర్గం ఆరోపణలు చేస్తుండగా..మరో వర్గం కుంట పట్టా భూమి మొత్తం కొనుగోలు చేసినం..రికార్డుకు మేమే ఉన్నాం..ఆ భూమిలో తోట కూడా సాగు చేస్తున్నాం..ఏమైనా ఆధారాలుంటే తీసుకరండి అంటూ మరోవర్గం వాదన..కుంట భూమి ఎలా కొనుగోలు చేస్తారు..పలుసార్లు ప్రభుత్వాలు కుంట మరమ్మత్తులు చేయించారు..అంతే కాదు చేపల పెంపకం కూడా చేశారు అంటూ గ్రామస్తుల వాదన.. మొత్తం మీద వడ్లవాణి కుంట భూమితో ఇరువర్గాల మధ్య లొల్లి షురువైంది. ఇరువర్గాల వివరాల ప్రకారం... ధర్మారం గ్రామంలో 184 సర్వే నంబర్ లో వడ్లవాణి కుంట ఉంది. సుమారు ఐదెకరాల భూమిలో కుంట ఉండగా నీటి సామర్థ్యం మూడు ఎకరాల వరకు ఉంటుంది. ఇరిగేషన్ రికార్డు లో వడ్లవాణి కుంట జియో ట్యాంగింగ్ చేసి కూడా ఉంది. కాగా వల్లపు కుటుంబ సభ్యులు రాములు, యాదగిరి, జహంగీర్, రాములు తదితరులు కుంట భూమి మాదేనని, తాతల తరం నుండి మాకే ఉంటుందని తెలిపారు. తమ పట్టా భూమి ఐదెకరాల భూమిలో కుంటను మా తాతలు ఏర్పాటు చేశారని అప్పటి నుండి అలాగే ఉందని, పలుసార్లు అధికారులు మరమ్మతు కూడా చేశారని, పొలాలకు నీరు పోయేలా తూము నిర్మించారని వివరించారు. రికార్డులో కూడా పట్టా కుంటగా నమోదు అయి ఉందని వివరించారు. కొన్నేళ్లుగా రికార్డు లో తమకు చెందిన పట్టా కుంట భూమి పక్కన ఉన్న రైతు పేరుపై వస్తుందని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ అమ్మారు..ఎప్పుడూ కొన్నారు అంటూ పలుసార్లు నిలదీసిన సరైన సమాధానం చెప్పకుండా వాగ్వివాదానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కుంట చుట్టూ కాడీలు పాతుతుండగా మా భూమిలో పాత వద్దని చెప్పినా వినకుండా పాతారని తెలిపారు. మాకు తెలియకుండా మాకు చెందిన 184 లో ఉన్న కుంట పట్టా భూమిని రికార్డుకు ఎక్కించుకుని తమకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా చేశామని తెలిపారు. కుంటను అక్రమంగా రికార్డు కు ఎక్కించుకున్నా వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



**కొనుగోలు చేసాం...**

ధర్మారం గ్రామంలో 184 సర్వే నంబర్ లో గల కుంట పట్టా భూమిని దాదాపుగా యాభై ఏళ్లకు పైగా కొనుగోలు చేశామని కొనుగోలు చేసిన రైతు తెలిపారు. కుంటను ఎక్కడ కూడా అక్రమంగా రికార్డుకు ఎక్కించుకోలేదని వివరించారు. భూమికి సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆ భూమి చుట్టు రక్షణగా కంచె ఏర్పాటు చేద్దామని ప్రభుత్వ సర్వేయర్ తో సర్వే చేయించుకుంటుంటే కొంతమంది తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని తెలిపారు. భూమికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఉన్న తీసుకరావాలని తెలిపారు. ఇదిలా ఉంటే సదరు రైతు గ్రామంలో వందల ఎకరాలు కొనుగోలు చేశారని అసైన్డ్ భూములను కూడా కొనుగోలు చేసి రైతులను మోసం చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు రైతుపై గతంలో గ్రామ సర్పంచ్ తో పాటు ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. వడ్లవాణి కుంట వివాదం పై అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చేస్తారా లేదా వేచి చూడాలి మరి..!



## నవ వధువుకు ఆర్థిక సహాయం అందజేత

**మేకల కనకయ్య ముదిరాజ్**

**మర్కూక్ మే 18(ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన దర్శనాల కవిత కనకయ్య కూతురు స్పందన వివాహానికి 5వేల రూ ఆర్థిక సహాయం అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ చెక్కల నర్సింలు కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం



**జగదేవపూర్: మే 18(ప్రజాజ్యోతి) :**మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన ఉమ్మరాజు లక్ష్మి (73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపి ఆదివారం మండల రజక సంఘం నాయకుల ను మునిగడప గ్రామానికి పంపించి మండల రజక సంఘం తరపున మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ బాల్ నరసయ్య అక్కారం నరసింహులు రాచమల్ల నర్సింలు దూలిమిట్ట రాములు మల్లేశం కమలాకర్ కనకయ్య వడ్లకొండ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**రాయపోల్ మే 18 ప్రజా జ్యోతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ కోశాధికారి ముక్రం అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో కామ్రేడ్ సిరాజుద్దీన్ బీడీ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ కోశాధికారి ముక్రం, రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యావారి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో బీడీ కార్మికుల సమస్యల పైన స్వయంగా కార్మికులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందన్నారు. బీడీ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను అరికట్టాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పేరుతో బీడీ కార్మికులకు రూ.416, పెరిగిన కూలి రేట్లు వెంటనే ఈ నెలలో ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

## ఇందిరా సౌర గిరి జల వికాసం తో గిరిజనుల కల సాకారం

సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అడవిని నమ్ముకున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలిచ్చి,బోర్లు వేయించి సౌర విద్యుత్ ద్వారా సాగునీటి వసతులు కల్పించి పండ్ల తోటలను పెంచుకునే విధంగా పండ్ల మొక్కలు నాటి లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక ఎకరానికి ఆరు లక్షల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం నిధులనుండే ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా ఆలోచన చేసి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి పెద్దఎత్తున ఇందిరా సౌర గిరి జల వికాసం పథకానికి నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా అడవి బిడ్డల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి రూ.12,600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల ఎకరాల ఎకరాలకు 2 లక్షల రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు మంత్రి వివరించారు.ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ నిరాదరణకు గురైన గిరిజనులను అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గిరిజనుల ఆదాయాన్ని పెంచే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదలుపెట్టనుందని,ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి గిరిజన సోదరులందరూ పెద్దఎత్తున తరలిరావాలని మంత్రి సూచించారు. ఈ పథకాన్ని ప్రతిష్టత్మాకంగా మా పాలమూరు జిల్లాలో ప్రారంభిస్తున్నందున జిల్లా గిరిజనుల తరపున గౌరవ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం

**రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి) :** అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని చార్మినార్ వద్ద ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలకు పోస్టుమార్టం రాజేంద్రనగర్ నివాసానికి మృతదేహాల్లో తీసుకురావడంతో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి చిన్నారులతో పాటు మరెందరో మృతి చెందడం చాలా బాధ కలిగించిందని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారు చెప్పిన కొన్ని అంశాలు పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో ఏ చిన్న సంఘటన కూడా ఈ విధంగా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇంతమంది చనిపోవడం అనేది జీర్ణించుకొని విషయం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా నిలబడతామన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు ప్రభుత్వం తరఫున కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా ఘటన స్థలంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు అన్నారు.

# వర్షం నీటితో పలు రోడ్లు జలమయం

- మక్తలో ఇళ్ల ముందు భారీగా చేరిన నీరు



**శేరిలింగంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మొత్తం మహబూబ్పేట్ లో అకాల కురిసిన భారీ వర్షం కారణంగా మియాపూర్ డివిజన్ లోని మాక్తలో నీ పలు వీధులన్నీ ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం నీటితో నిండిపోయాయి. ఇన్నాళ్లు అధికారం లో ఉన్న పార్టీలు, అధికారులు చేసిన తప్పిదాలా వల్ల నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ గ్రామస్తులు తెలిపారు. వర్షం నీరు సక్రమంగా వెళ్లే దారులను అభివృద్ధి పేరుతో మూసివేశారు. మరికొన్ని డైవర్ట్ చేశారు.దీంతో వర్షం నీరు ఇళ్లమధ్య లోనే రోడ్లపై జామ్ అయ్యాయి. ధీంతో ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఐలపురం రాములు తెలిపారు. ఇప్పటికైనా రాబోయేది వర్షాకాలం అధికారులు స్పందించి వర్షం నీరు నిలువకుండా చూడాలని గ్రామస్తులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సంతానోత్పత్తిపై అవగాహనకు ఒయాసిస్ జననీ బస్సు యాత్ర

**హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి) :** మాతృత్వ మాసంగా మే నెలను జరుపుకోవడానికి మదర్స్ డే సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో ఒయాసిస్ జననీ బస్సు యాత్రను విజయవాడ నుండి మొదలు పెట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా 30 రోజుల పాటు, 30 పట్టణాలలో జర్నీ అనే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించిందని ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ యాత్రను ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ ఎం.కృష్ణ చైతన్య, ఇతర ప్రముఖులతో కలిసి ఈ ఈ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. డాక్టర్ త్రిపుర, డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, డాక్టర్ సోమలత పాల్గొన్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

-బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్

**హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి):** 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఏడున్నర దశాబ్దాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను అన్ని రంగాలల్లో చిన్నచూపు చూస్తూ మోసం చేశాయని అన్నారు. ఆదివారం కొల్లాపూర్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు రిలే నిరాహార దీక్షల్లో రిటైర్డ్ డీఈవో శివార్చక విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లిఖార్జున్, పచ్చిపాల సుబ్బయ్య, బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిచే వరకు రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గం కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. గ్రామ గ్రామాన బీసీ కులాలను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. ఛలో కొల్లాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం బీసీ కుల సంఘాల నాయకులకు, బీసీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ యాదవ్, డాక్టర్ పగడాల శ్రీనివాసులు, సదానంద్ గౌడ్, బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్, బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,రాజేందర్,మేకల సాయిలు యాదవ్, వాకటి ఆంజనేయులు,గాలి యాదవ్, పెబ్బేటి కృష్ణయ్య, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మరో గౌరవ డాక్టరేట్ అందుకున్న మోటూరి నారాయణరావు

**శేరిలింగంపల్లి,మే18 (ప్రజాజ్యోతి):** దేశ రాజధాని న్యూఢిల్లీ కళామంచ్ ఆడిటోరియంలో పాత్రికేయుడు , కవి,రచయిత డాక్టర్ మోటూరి నారాయణరావు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమన చిన్నారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ అవార్డులు 2025, గౌరవ డాక్టరేట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సాహితీ, సామాజిక సేవలు అందిస్తున్న మోటూరి నారాయణ రావు కు గౌరవ డాక్టరేట్ ను సెంట్రల్ జీఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్),నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ,విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు,సుప్రీంకోర్టు న్యాయవాది, డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ స్వీకారోత్సవం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడిగా, సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సాహిత్య సేవలందించటంతో పాటు ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ గా డాక్టర్ మోటూరి నారాయణరావు సమాజంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా పటాన్ చెరు నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది రాష్ట్రాల నుంచి సహస్ర కవులను ఒకచోట సమావేశపరచి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించటంతో పాటు వందమంది కవులతో వంద అంశాలతో వెలువరించిన శత కవన కృతులు, మరో 58 సంకలనాలను



ప్రచురించిన డాక్టర్ మోటూరి నారాయణరావు సాహిత్య సేవలకు, అదే విధంగా సామాజిక సేవలకు గాను సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను అందించారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. సమాజ హితమే సాహిత్య అభిమతం కావాలనే ఉద్దేశంతో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా జాతీయ స్థాయిలో ఎందరో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. తానా సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో తెలుగు భాషాభివృద్ధి కోసం, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణ కోసం జరుగుతున్న అమ్మ,నాన్న, గురువు శతకార్చన కార్యక్రమం, వందే విశ్వ మాతరం పేరుతో వంద దేశాల తెలుగు సాహిత్య యాత్రలో భాగంగా భారత దేశ ప్రతినిధిగా పనిచేస్తుండటం, అదే విధంగా ఒక వైపు సాహిత్య సమావేశాలు, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న డాక్టర్ మోటూరి నారాయణరావు కు మరో డాక్టరేట్ వరించటంపై పలువురు నాయకులు, సాహితీ వేత్తలు, పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు

# క్రీడలలో నైపుణ్యాలను వెతికి తీయాలి..!

**నందిగామ, మే 18 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఆదివారం జూనియర్ సిపిఎల్ సీజన్ 5 క్రికెట్ లీగ్ ను మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెతికి తీయాలని అన్నారు. ఈ క్రీడాకారులకు స్పాన్సర్ గా బహుమతులు అందజేసి అందజేసిన మంకల శ్రీశైలం టోర్నమెంట్లో గెలుపొందిన జట్టుకు పదివేల నగదు



బహుమతులు అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన చెట్టుకు 5వేల నగదు బహుమతి రన్నర్స్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరేందర్. ఆవుల శివశంకర్, స్వాములయ్య, బుగ్గ శ్రావణ్, శ్రీను, రాజు, శేఖర్, శ్రీశైలం, నరసింహ, రవి, ఖలీద్, వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కుంట్లూరు చౌరస్తాలో హయత్ నగర్ పోలీసుల వాహనాల తనిఖీలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే18 (ప్రజా జ్యోతి) :** నిబంధనలు ఉల్లంఘించి వాహనాల్లో నిషేధిత మత్తు పదార్థాలు,మారణాయుధాలు, ఇతరాత్ర తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ హెచ్చరించారు.సాధారణ వాహనాల తనిఖీల్లో భాగంగా ఆదివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరు చౌరస్తాలో ఎస్సై వెంకట్ రెడ్డి, సిబ్బందితో కలిసి ఆయన వాహనాల తనిఖీలు చేపట్టారు.హయత్ నగర్ నుండి కుంట్లూరు చౌరస్తా మీదుగా పెద్ద అంబర్పేట్, బండ్లగూడ,పసుమాముల వైపు వెళ్లే అనుమానాస్పద కార్లు, ట్రక్కులు, లారీలు ఆటోలను నిలిపి వాహనాల డిక్కీలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనాల్లో నిషేధిత వస్తువులు ఏమీ లేవని నిర్ధారించుకొని తిరిగి పంపించి వేశారు.ఈ సందర్భంగా వాహనదారులకు నిషేధిత మత్తు పదార్థాలపై ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ అవగాహన కల్పించారు.

# బోయినపల్లి లోని అయ్యప్ప తీర్థ క్షేయత్రం లో శ్రీ సర్వైశ్వర్య పూజ నిర్వహిస్తున్న వేద పండితులు ..

**దీప కాంతులతో భక్తులకు దర్శనం ఇచ్చిన అయ్యప్ప స్వామి**

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే 19 ( ప్రజా జ్యోతి ):** భక్తులకు అన్ని రంగాలలో దైవిక అనుగ్రహాలను పొందేందుకు రూపొందించబడి ప్రాచీన పరశురామ విధానం ప్రకారం నిర్వహించబడే శ్రీ సర్వైశ్వర్య పూజ కార్యక్రమం బోయినపల్లి లోని శ్రీ శబరిమల అయ్యప్ప తీర్థ క్షేత్రం లో కన్నుల పండుగల నిరవహించారు ఈ నేపధ్యం లో ఆలయం లోని గణపతి ,సుబ్రమణ్య స్వామి ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యకంగా అలంకరించారు , ఆలయం చుటూ వేళా సంఖ్యలో భక్తులు దీపాలను వెలిగించారు ఈ దీపాల వెలుగుల కాంతుల తోనే శ్రీ సర్వైశ్వర్య పూజ కార్యక్రమం వేదమంత్రాల సాక్షిగా వేదపండితులు నిరవహించారు , పూజ జరుగుతున్న సమయం లో ఆలయ ప్రాంగణం కేవలం దీప దివ్య కాంతుల్లో వెలిగిపోయింది స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రో గిపోయింది దీప కాంతులలో వచ్చిన కిరణాలూ స్వామి పైన పడుతున్న సమయం మహా హారతి కాంతి లో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు, అనంతరం ఆలయం లో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సర్వైశ్వర్య పూజ అంటే అన్ని శుభాలను మరియు ఐశ్వర్యాన్ని ప్రసాదించే పూజ. ఇది వివిధ దేవతలకు మరియు దైవ శక్తికి అంకితం చేయబడుతుంది. ఈ పూజ ద్వారా, భక్తులు తమ కోరికలను నెరవేర్చుకోవచ్చు, తమ జీవితంలో సంతోషం , ఐశ్వర్యాన్ని పొందవచ్చు అని భక్తులకు భోదించారు





# మ్యూజియంలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ**



**హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మ్యూజియం డే సందర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ డిపార్టుమెంట్, సివిల్ సొసైటీ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని గన్‌ఫౌండ్రీలోని సెంటినరి హెరిటేజ్ మ్యూజియంలో ఎ మ్యూజియం డే వాక్ నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి స్వాగతం పలికారు. వేదకుమార్ మణికొండ చైర్మన్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు మాట్లాడుతూ ప్రపంచంలోనే నేషనల్ మ్యూజియం అతి ఉత్తమమైనదన్నారు. కుతుబ్‌షాహి పీరియడ్, అజవ్‌షాహి పీరియడ్‌ల వరకు మ్యూజియంలకు ప్రాముఖ్యత ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ లోని సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచలోనే గొప్ప మ్యూజియం అని అన్నారు. బోధన్, కామారెడ్డి ప్రాంతాల్లోని తాను పర్యటించి, స్థానికులను అడిగి, అక్కడి చారిత్రక కట్టడాలు, ప్రదేశాలను తెలుసుకొని, ఒక ప్రాజెక్టును రూపొందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ ద్యావనపల్లి సత్యనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్కియాలజీ బాబ్జీ రావు, చరిత్రకారులు సంగనభట్ల నర్సయ్య, శ్యాంసుందర్, స్థపతి శ్యాంసుందర్, అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి కె.రూపి, సూపరింటెండెంట్ రాజు, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు కో-ఆర్డినేటర్ ప్రభాకర్, ఇన్‌చార్జి ఖైదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# 'భూపతి చంద్ర 'స్మారక పురస్కారాల ప్రదానం అభినందనీయం



**'భూపతి చంద్ర' స్మారక కథానికల పోటీ-2025 పురస్కారాల ప్రదానోత్సవ సభలో సీనియర్ సంపాదకులు కే.రామచంద్రమూర్తి**

**హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి) :** భూపతి చంద్ర 'స్మారక పురస్కారాల ప్రదానం అభినందనీయం అని సీనియర్ సంపాదకులు కే.రామచంద్రమూర్తి అన్నారు. సాహిత్య చరిత్రలో 'కథానిక' ప్రక్రియకున్న విశిష్టతను గుర్తించి తెలుగు కథానికకు మరింత ఉద్వేగభరితమైన ఉత్తేజాన్ని అందించాలని కథానికల పోటీని నిర్వహించాలని ట్రస్ట్ అధ్యక్షులు ఎంఎల్.కాంతారావు నిర్వహించిన 'భూపతి చంద్ర' స్మారక కథానికల పోటీ-2025 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్తులో నిర్వహించారు. కె.రామచంద్రమూర్తి(సీనియర్ సంపాదకులు) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆత్మీయ అతిథిగా బి.నరసింగరావు(సినీ దర్శకుడు, సాంస్కృతిక ప్రతినిధి), గౌరవ అతిథిగా, ప్రొ.మన్నవ సత్యనారాయణ(పూర్వాధ్యక్షులు, తెలుగు శాఖ, నాగార్జున యూనివర్సిటీ) పాల్గొన్నారు. సభా నిర్వహణ కార్యక్రమాన్ని సి.ఎస్?.రాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలో ఎంపిక చేసిన కథానికలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను, ఐదు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. మణికొండ లక్ష్మీకాంతారావు తమ స్వాగతోపన్యాసంలో సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ తెలుగు కథానికకు మరింత ఉద్వేగభరితమైన ఉత్తేజాన్ని అందించాలనే ఒక బృహత్తర ఉద్దేశంతో కథానికల పోటీని నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డులు అందజేస్తామని తెలిపారు. అనంతరం చాగంటి ప్రసాద్(హైదరాబాద్) 'తీరని రుణం 'ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ బహుమతి, 'అనుకోని జ్ అతిథి'(ఉప్పులూరి మధుపత్ర శైలజ), తృతీయ బహుమతి 'కర్రెకోడి'(కొండ మల్లారెడ్డి, సిద్దిపేట), ప్రోత్సాహక పురస్కారాలను సమీద (ఎం.శ్రీనివాసరావు), వెన్నెల రాగం(గొర్లివాని శ్రీనివాస్), సాగని పయనం(వాసవ దత్తరమణ), శారదా విజయం(ఎస్ గంగలక్ష్మి), ఏది ముఖ్యం(పప్పు శాంతాదేవి) లను అందజేశారు. అనంతరం వారిని శాలువతో సన్మానించారు.

# "బ్యాడ్మింటన్ పికిల్ బాల్ కోర్ట్ ఘనంగా ప్రారంభోత్సవం

**టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** హస్తినాపురం డివిజన్ టీకేఆర్ కమాన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ పికిల్ బాల్ కోర్టును టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై .. కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా కొంతసేపు షటిల్ ఆడారు. అనంతరం మధు యాష్కి మాట్లాడుతూ క్రీడలు ఎంతగానో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చక్కటి ఉత్తేజ భరితమైన ఆలోచన విధానాన్ని పెంపొందిస్తాయని



ప్రతి క్రీడలు స్పోర్ట్స్ గా తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలో నిర్వాహకులు కోటగిరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, షిర్వి గౌతమ్ చంపాపేట, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నరసింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నెలపాటి రామారావు, గణేష్ నాయక్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దుర్గారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, తోకటి కిరణ్, ఓరుగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి క్యాన్సర్ పై అవగాహనే లక్ష్యంగా వైట్ థాన్ రన్

**- బాధితుల చికిత్సకు విరాళాల సేకరణ కూడా..**

**- ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ రన్లో 1500 మందికి పైగా హాజరు**




**శేరిలింగంపల్లి,మే 18 (ప్రజా జ్యోతి):** పిల్లలకు వచ్చే కంటి క్యాన్సర్పై అవగాహన, చికిత్సకు విరాళాల నిమిత్తం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని టీ-వర్క్స్ వద్ద తలపెట్టిన వైట్ థాన్ 10కే రన్ ను రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి ప్రారంభించారు.ఎల్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇది ఏడవ రన్.ఈ కార్యక్రమం ప్రపంచ రెటినోబ్లాస్టోమా (కళ్ల క్యాన్సర్) అవగాహన వారం ఈ సంవత్సరం మే 11నుంచి 17 వరకు జరిగింది. ప్రజలు ఈ 10కే రన్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి మాట్లాడుతూ... ఈ వైట్థాన్ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని మన పరిధిలో ఉన్న వారితో పంచుకోవాలన్నారు. తద్వారా చిన్న పిల్లల్లో వచ్చే ఈ క్యాన్సర్ను ముందుగా గుర్తించేందుకు సహాయపడవచ్చన్నారు. ఎంతో మంది చూపును, ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ఈ వ్యాధిని పిల్లల్లో గుర్తించేందుకు తల్లిదండ్రులు ఒక ప్రయత్నం చేయాలన్నారు. ఫొటోలు తీసేటప్పుడు ఫ్లాష్తో తీయాలన్నారు. అలా తీసినప్పుడు కళ్లలో ఏదైనా తెల్లగా కనిపిస్తే, అది రెటినోబ్లాస్టోమా సూచన కావచ్చన్నారు. అప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా కల్లం అంజిరెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఓక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ కంటి క్యాన్సర్ లక్షణాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు దీని గురించి తెలుసుకోవాలన్నారు. 5కే రన్ ను డైమండ్ స్పాన్సర్లు డీఎస్ఆర్ ఎస్ఆర్ ప్రైమ్ స్పేసెస్ ఎల్ఎల్పీ, అల్కాన్ ల్యాబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 3కే రన్ ను గోల్డ్, సిల్వర్ స్పాన్సర్లు నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) లిమిటెడ్, ఐడీబీఐ లిమిటెడ్ ప్రారంభించాయి. ఈ రన్లో 1500 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 25 వేల చెక్కును బాధితులకు అందజేసిన వి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం కారణంగా నలుగురు 4 హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, ఆదివారం వారికి మంజూరు అయిన రూ.2,25,000/- ల చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ముకన్న, వెంకన్న, ప్రసాద్, విఘ్నేష్, కిశోర్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు దేవాదయ శాఖ పరిధిలోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పండితులు శ్రీ శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు స్వాగతం పలికి కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, చెదురువల్లి శ్రీనివాస్ రావు, చేరుకుల రాజు యాదవ్, అరిగె శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, ముసలి బాలరాజ్, అంకెనపల్లి రాము, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షలు ఎంతో కఠినమైవి

**పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి**



**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** పవిత్రమైన హనుమాన్ దీక్షలు ఎంతో కఠినమైనవని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. హనుమాన్ మండల, అర్థ మండల, పావు మండల హనుమాన్ దీక్ష ఆచరించిన స్వాముల్లో పాపిరెడ్డి నగర్ కు చెందిన బోకూరి చంద్రారెడ్డి స్వామి, వి.వేణు స్వాములు ఆదివారం పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం నుంచి తాడు బంద్ వీరాంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్ర గా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి, ఆలయ అర్చకులు రమేష్ పంతులు హజాయ్ జెండా ఊపి పాదయాత్ర ను ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 16వ టై యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ ప్రాంతీయ ఫైనల్స్ నిర్వహణ

**- ఫెమిలియర్ ఫేసెస్ జట్టు విజేతగా నిలిచింది ఇన్క్లూడ్ కల్ట్.ఫిట్ వరుసగా మొదటి, రెండో స్థానాల్లో నిలిచాయి.**

**విజేత జట్టు గ్లోబల్ టి వై ఈ ఫైనల్స్లో హైదరాబాద్ను ప్రతినిధ్యం వహించనుంది**




**శేరిలింగంపల్లి,మే 18 (ప్రజాజ్యోతి):** టై హైదరాబాద్ ఆధ్వర్యంలో 16వ టై యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ ప్రాంతీయ ఫైనల్స్ శనివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఫ్యూజీ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం హైస్కూల్ విద్యార్థుల ఆవిష్కరణ మరియు స్టార్టప్ ఉత్సాహాన్ని ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషించింది.హైదరాబాద్లోని ప్రభుత్వ అంతర్జాతీయ పాఠశాలలకు చెందిన ఆరు జట్లు, మూడు నెలల మెంటారింగ్ మరియు ఒక నెల శిక్షణ అనంతరం తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించాయి.ఈ కార్యక్రమంలో ఎలివేటర్ పిచ్లు, ప్రశ్నోత్తరాలు, పరిశ్రమ నిపుణుల నుండి విలువైన అభిప్రాయాలు భాగమయ్యాయి. టి వై ఈ 16వ ఎడిషన్ ప్రాంతీయ ఫైనల్స్ విజేత జట్టు: ఫెమిలియర్ ఫేసెస జట్టు సభ్యులు సత్విక్ రెడ్డి చెన్నా, యాషిక,అభిరామ్ నోరి,ఎ జగదీశ్ మొదటి రన్నరప్ జట్టు ఇన్క్లూడ్ సభ్యులు దక్షిత, మాన్యా గుప్తా, వెలూరి పూర్వి శ్రేస్టా, నాగ ద్రుతి, అనన్య,రెండవ రన్నరప్ జట్టు,ఎర్ట్వార్మ్ కల్ట్.ఫిట్స ఖ్యులువేద హంసిని, నిహాల్ సల్లా, జితేంద్ర, అభ్యూన్ బొంతల, పురాజ్ సాయి మక్కిలినేని, నల్లపోతుల దయమణి విజేత జట్టు ఈ సంవత్సరం ఢిల్లీలో నిర్వహించబడనున్న గ్లోబల్ టి వై ఈ ఫైనల్స్లో హైదరాబాద్ను ప్రాతినిధ్యం వహించనుంది. ప్రత్యేకంగా,ఈసారి మొదటి రన్నరప్ జట్టుకూడా వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా గ్లోబల్ పోటీలో పాల్గొనవచ్చు. కి వై ఈ టిఐఈ యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ఇది ప్రపంచవ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థుల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఆవిష్కరణాత్మక ఆలోచనలతో కూడిన అంతప్రెన్యూర్ భావనను పెంపొందించేందుకు టై చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వర్క్షాప్లు, పరిశ్రమ మెంటార్ల మెంటారింగ్, బిజినెస్ ప్లాన్ పోటీలు లభిస్తాయి. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వం,సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుంది.ప్రముఖ అతిథి సుబు ఎం కోటా వ్యాఖ్య టి వై ఈ బోస్టన్లో ప్రారంభమైంది. నేను అక్కడ చార్టర్ మెంబర్ను. ఈ కార్యక్రమం సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చెందింది. ఇవాళ విద్యార్థుల నైపుణ్యాలను చూస్తూ చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో వీరు మంచి స్టార్టప్ వ్యవస్థాపకులు అవుతారని నమ్మకం ఉంది.టీఈ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ పగడాల వ్యాఖ్య టి వైఈ ద్వారా విద్యార్థులలో చిన్న వయస్సులోనే ఆవిష్కరణా విత్తనాలను నాటుతున్నాం. వారు ఏ వృత్తిని ఎంచుకున్నా,ఈ కార్యక్రమం వారు బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడంలో ఉపయోగపడుతుంది.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి....

**కల్హే ర్. 18.మే ట. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్. మండల కేంద్రంలో ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు కొనుగోలు కేంద్రమైన జొన్నల తూకం కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన జొన్నలను గాని వరి పంట గాని ప్రభుత్వం సహాయకారిగా ఉండి రైతులకు అందుబాటులో రైతు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అటువంటి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మధ్య దళారుల మాటలు విని మోసపోవద్దని తెలిపారు కొనుగోలు కేంద్రం సందర్శించిన వెళ ఎమ్మెల్యే గారి వెంట పార్టీ కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు ఎన్నానమ్ నరసింహారెడ్డి. కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు



# దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, కృషిలో ఉండాలి

**- నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు కుమారస్వామి**

**నవయువ యూత్ క్లబ్, సేవా భారతి కిషోర్ వికాస్ ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి డివిజన్ లో దేశభక్తి ర్యాలీ**

**రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి) :** దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, కృషిలో ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'ను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని నవ యువ యూత్ క్లబ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతి కిషోరి వికాస్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలిపురంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభమై గణేష్‌నగర్ బొడ్రాయి, భావన ఋషి కాలనీ, ఆదర్శ కాలనీ, టీ.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ, మధుబన్ కాలనీలో దేశభక్తి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో భారత్ మాతాకీ జై', 'ఉగ్రవాదం నశించాలి' అనే నినాదాలతో విద్యార్థులు, యువకులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ భారత సైన్యం పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై విజయవంతంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ విజయాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా భావించాలి అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ ర్యాలీ ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించడం, ఉగ్రవాదం వ్యతిరేకంగా అవగాహన కల్పించడం మా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్వామి వివేకానంద చూపించిన దేశసేవా మార్గాన్ని అనుసరించుతూ, ప్రతి యువకుడు దేశ భవిష్యత్తుకు ఓ దీపస్తంభంలా నిలవాలి అన్నారు.మన దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికుల త్యాగం గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని యువతను ప్రేరేపించడమే మా అభిప్రాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా భారతి కిషోరి వికాస్ సమన్వయ కార్త లక్ష్మి ,క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, కిషోరి వికాస్ కార్యకర్తలు ఆడికే శ్రావణి, ఎస్ లక్ష్మి, స్వప్న, ఝాన్సీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పేదల పక్షాన వుంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తుంది

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే .18 (ప్రజా జ్యోతి):** పేదల కష్టాలు కన్నీళ్లు తీర్చడానికే బిజెపి పార్టీ ఆవిర్భవించిందని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఓల్డ్ బోయినపల్లి లో 119 డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయం స్థానిక బీజేపీ నాయకుడు తిరుపతి అధ్వర్యం లో ఏర్పాటు చేశారు . ఆదివారం జరిగిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పేదలకు ఎక్కడ అన్యాయం,అవినీతి జరిగినా, కష్టం వచ్చినా బిజెపి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్‌ను ఛీకొట్టిందన్నారు.మీ పాలన వద్దు బాబోయ్ అంటు కాంగ్రెస్‌ను ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు.హైదరాబాద్ నగరంలో కూకట్ పల్లి డివిజన్ లో అత్యంత బలంగా ఉన్న పార్టీ బిజెపి అని అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని పేదల పక్షాన ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలో పార్టీ స్ఫూర్తిని ఇవ్వాలన్న ఎలాంటి కార్యక్రమం ప్రారంభించాలన్న కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ప్రారంభమయ్యే గొప్ప సంస్కృతి ఉందన్నారు.నిత్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చడానికి అదేవిధంగా రేషన్ కార్డు కావాలన్నా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలన్న మురికి కాలువలు బాగుపడాలన్న మంచినీటి సరఫరా జరగాలన్న ఎక్కడ ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా



అందుబాటులో ఉండి ప్రజలకు మేము ఉన్నామని బరోసా బోయిన్ పల్లి కార్యాలయం ప్రారంభమన్నారు. బోయిన్పల్లి డివిజన్లోని హస్మత్ పేట చెరువు సమీపంలో ఎన్నో సంవత్సరాల క్రితం పేదలు కట్టుకున్న ఇండ్లకు హైడ్రా పేరిట రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు.పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా బిజెపి అండగా ఉంటుందని భరోసా తెలిపారు.భవిష్యత్ లో తెలంగాణలో బిజెపిదే అధికారం అని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు తిరుపతి, పప్పు పటేల్ , జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి,కాంతారావు,వడ్డెపల్లి రాజేశ్వర్ రావు,రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,నల్లోల శేఖర్,రమేష్, లక్ష్మి , పద్మ , సరోజ తదితరులు ఉన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమములో పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,మే 18 (ప్రజాజ్యోతి):**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో జరిగిన నాభిశీల (బొడ్రాయి) ప్రాతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,బాలింగ్ గౌతమ్ గౌడ్ దాత్రి నాథ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి వస్తుందన్నారు.గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని , ఎలాంటి అశుభాలు జరుగకుండా ఉండలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయి ని ప్రతిష్టించే వాళ్ళు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అమ్మ వారి ఆశీర్వాదం ఎల్లప్పుడు ప్రజలపై ఉండలని అమ్మ వారిని వేడుకున్నట్లు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.గ్రామం నడిమధ్యలో నిలువుగా నాటిన రాయిని బొడ్రాయి (బొడ్డురాయి) పిలుస్తారు. గ్రామ నిర్మాణ సమయంలో పొలిమేరలను నిర్ణయించి.. ఆ వైశాల్యానికి మధ్యభాగంలో ఈ బొడ్డురాయిని ప్రతిష్ఠిస్తారు. శాస్త్రోక్తంగా పూజిస్తారు. మానవ శరీర మధ్యభాగంలో 'నాభి'లాగా.. గ్రామానికి బొడ్రాయి మధ్య భాగంగా ఉంటుంది. అందుకే, దీనికి బొడ్డురాయి అని పేరు. బొడ్రాయి మొత్తం మూడు భాగాలుగా ఉంటుంది. కింది భాగాన్ని బ్రహ్మ స్వరూపంగా భావించి నాలుగు పలకలుగా



చెక్కుతారు. మధ్యభాగాన్ని విష్ణువుకు ప్రతీకగా ఎనిమిది పలకలతో, పై భాగాన్ని శివుడి స్వరూపంగా భావించి లింగాకారంగా చెక్కుతారు. ఊరి మధ్య భాగంలో గద్దెను నిర్మించి, దానిపైన బొడ్రాయిని ప్రతిష్ఠిస్తారు. అంతకుముందే బొడ్రాయి కింద ఎనిమిది మంది పొలిమేర దేవతలకు అధిదేవత, శక్తి స్వరూపిణిగా కొలిచే శీతలాదేవి అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్ఠిస్తారు. పొలిమేర్లలో ఉన్న దిక్కుల వారీగా ఆయా దిక్కులకు సంబంధించిన యంత్రాలను, సర్వతోభద్ర యంత్రాన్ని భక్తిపూర్వకంగా స్థాపన చేస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్,యాదగిరి, జనార్దన్,మల్లేష్, మల్లేష్ యాదవ్, కృష్ణ, నరేందర్ బల్లా,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లిలో భారీ అగ్నిప్రమాదం

**రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి):** షార్ట్ సర్క్యూట్ వల్ల మూడంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం చెల్లరేగి ఒక్కసారిగా మంటలు ఎగిసిపోవడంతో ఇంట్లో ఉన్న వారంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు ఈ ఘటన మైలార్దేవుపల్లి మొగల్ గల్స్ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ మొగల్స్ కాలనీలో మూడంతస్తుల భవనంలో షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా మంటలు వేయడంతో ఇంట్లో ఉన్న దాదాపు 15 మంది భయంతో టెర్రస్ పైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు ఫైర్స్ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంబడే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు నడపడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## పదవ తరగతి విద్యార్థులను,ఇంటర్ విద్యార్థులను సన్మానించిన లైన్మెన్ రాముడు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 18:** అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం గోపాలదీన్నే గ్రామములో విద్యుత్తు లైన్మెన్ రాముడు తన పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఇంటర్ విద్యార్థులను సన్మానించడం జరిగింది. అనంతరం రాముడు మాట్లాడుతూ..పదవ తరగతి విద్యార్థులు మరియు ఇంటర్ విద్యార్థులు మంచిగా పాస్ కావడం చాలా సంతోషం,మరియు మీ భవిష్యత్తు ఇంకా చాలా ఉన్నది మీరు ఉన్నతమైన స్థానంలో కి పోవాలంటే పై చదువులో మంచిగా చదువుకుంటూ మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకునే విధంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని తెలపడం జరిగింది.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే



**కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు.మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతికి సంతాపం తెలిపి,మృతదేహం పైన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,అండగా ఉంటామని అన్నారు.వారితో పాటు పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్ సురేందర్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# రాజ్యాధికారం దిశగా బీసీలు ఎదగాలి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** బీసీలరా ఆత్మ అభిమానంతో బ్రతకడం నేర్చుకోండి, అగ్రకులాల పార్టీల మీద, వాళ్ల నాయకత్వాల మీద అభిమానం చూపడం కాదు, మనకు నాయకత్వం వహించే వ్యక్తులను, సంఘాలను కీర్తించు అట్లాగే ఆత్మ అభిమానాన్ని, రేపటి భవిష్యత్ తరాన్ని ఎవరికీ తాకట్టు పెట్టవద్దని ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కొండల గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారత వనిలో పాలకుల పాలన చూసినట్లయితే ప్రభుత్వ రంగం పూర్తిగా సైజు తగ్గించడం జరిగింది, అదే ప్రైవేట్ రంగాన్ని ఆకాశానికి ఎక్కించారని అని అన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వరు, దీంతో డబ్బున్న వాళ్ళే మళ్లీ ఆర్థికంగా ఎదగడం వాళ్లే వందల వేల కంపెనీలు పెట్టడం వాళ్లే బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకోవడం జరింగింది అని ఈ సందర్భంగా అన్నారు పేదవాడు పేదవాడు గానే, డబ్బున్న వాడు డబ్బును పెంచుకున్నాడు తప్ప 77 ఏళ్ల స్వాతంత్ర ఫలాలు బీసీల జీవన స్థితిగతుల లో మార్పులు రాలేదు ఆవేదన వ్యక్తం చేశారు . ఓటు అనే దానిని అగ్రకులం బంగారం కంటే ఎక్కువగా వాడుకుంటున్నారని, ఆ ఓటుని బీరు,బిర్యాని నోటు ఇచ్చి లాగేసుకొని అధికారాన్ని అనుభవిస్తున్నారు. అంతేకాకుండా బీసీ సమాజాన్ని విభజించు పాలించు చాలా చాకచక్యంగా మన ముందల తీసుకొచ్చి ఆ రాజకీయాలను, విధానాలను మన మెదడులోకి ఎక్కించారు అని అన్నారు. ఈ రాజకీయాలను, ప్రయోజనాలను మనం అర్థం చేసుకోకుండా పదేపదే బీసీ సమాజం తప్పు చేసిన వాళ్ళుగా చరిత్రలో మిగిలిపోతాం అన్నారు. భవిష్యత్ తరం మన పిల్లల జీవితాలు ప్రభుత్వ రంగంలో రక్షణ దొరకక అంధకారమవుతామని అన్నారు. ఇప్పటికైనా మన ఓటు మనమే వేసుకొని రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దాం అని ఈ సందర్భంగా అన్నారు

# కొత్తగా ట్యాంక్ కట్టారు వదిలేశారు పాత ట్యాంక్ నుంచే నీళ్లు సప్లై

**ట్యాంకిని శుభ్రం చేయక పురుగులు పడ్డ నీళ్లనే వదులుతున్నారు.**

**ఈ నీళ్లు తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది అంటున్నారు.**


**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 18:** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వేసవి సమ్మరిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ఉన్నతాధికారులు క్రింది స్థాయి అధికారులకు స్పష్టంగా చెప్పిన వారి మాటలను పెడచెవున పెడుతున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీళ్లు తాగడం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా ఉండేందుకు అధికారులు చెప్తుంటే క్రింది స్థాయి అధికారులు మాత్రం ప్రజల మాటలు గాలికి వదిలేసి పబ్బం గడుపుకుంటున్నారు. దీనికి ఉదాహరణ. ఉమ్మడి గండీడ్, మహమ్మదాబాద్ మండలాలలో రుసుం పల్లి గ్రామ అనుబంధ గ్రామ అయినా వడ్డే గుడిసెల్లో రెండు సంవత్సరాల కిందట కొత్తగా ట్యాంక్ ని కట్టారు వదిలేశారు పాత ట్యాంక్ నుంచి పురుగులు పడ్డ నీళ్ళని వదులుతున్నారు. ట్యాంక్ ని శుభ్రం చేయలేక చాలా రోజుల నుంచి పురుగులు పడ్డ నీళ్లని అట్లాగనే వదులుతున్నారని అంటున్నారు. ఈ నీళ్లు తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఉన్నంత అధికారులు క్రింది స్థాయి అధికారులకు చాలా స్పష్టంగా చెప్పిన వారి మాటలను గాలికి వదిలేసి వారి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగనే కొనసాగితే గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా పురుగులు పడ్డ నీళ్లు త్రాగడం వల్ల గ్రామ ప్రజలందరూ విష జ్వరాలతో బాధపడే అవకాశం ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ విషయంపై ఉన్నంత అధికారులు దృష్టి పెట్టి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి అధికారులను తక్షణం చర్య తీసుకొని త్రాగునీటి సమస్యను



పరిష్కరించాలని వారు తెలిపారు.

**స్వచ్ఛమైన నీళ్లని అందిస్తలేరు గ్రామస్తుడు.**

**బోర్ వెంకటయ్య.**



గ్రామానికి సంబంధించిన అధికారులు స్వచ్ఛమైన నీళ్లని అందిస్తలేరు పురుగులు పడ్డ నీళ్లు వదులుతున్నారు ఈ నీళ్లు తాగడం వల్ల గ్రామ ప్రజలందరూ రోగాల బారిన పడే ఆకాశం ఉందని అన్నారు. ఎన్నిసార్లు గ్రామానికి సంబంధించిన అధికారులకు చెప్పిన వారు మా మాటలను పెడచెవున పెడుతున్నారు ఇటువంటి వారిపై ఉన్నంత అధికారులు పరిశీలించి తక్షణం చర్య తీసుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే,పెద్ద సంఖ్యలో ఉద్యమం చేస్తాం



**కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి):** రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే ప్రజల అందరితో కలిసి పెద్ద ఉద్యమం చేస్తామని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి అన్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలానికి చెందిన మాధారం గ్రామం నుండి రాచాలపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాచాలపల్లి గేట్ వద్ద బీజేపీ నాయకులు నరేందర్ గౌడ్ చేపట్టిన నిరాహార దీక్ష కు మద్దతు గా రెండవ రోజు మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా, ఊర్కొండ మండల ప్రజలకు,జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్న మాధారం,రాచాలపల్లీ రోడ్డును అభివృద్ధి చేయాలని,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు.శంకుస్థాపన చేసి నేటికీ ఎలాంటి పనులు ప్రారంభించక పోవడం పై ఆచారి మండిపడ్డారు. ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమై రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకుంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమం చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గ ప్రసాద్,నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్,బీజేపీ యువ నాయకులు దివాకర్ గౌడ్,ప్రశాంత్ గ్రామస్తు లుజంపులు,సత్యనారి, నాగయ్య గ్రామ యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## యంగంపల్లి మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం గుండెపోటు తో మృతి చెందారు.ఆదివారం శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసినివాళులర్పించిన తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మాజీ సర్పంచులు యాదగిరి రెడ్డి, పండు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## వాసవి క్లబ్ లఅధ్యక్షులకు ఘన సన్మానం




**కల్వకుర్తి,మే 18 (ప్రజా జ్యోతి):** వాసవి క్లబ్‌ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్ లను ఇంటర్నేషనల్ ఆధ్వ ర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు నంచర్ల స్టబుల్ స్టేషన్ లో కరెంటు అంతరాయం.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 18:** నేడు ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్ మండలాలలో నంచర్ల స్టబుల్ స్టేషన్ లో కరెంటు మరమ్మతులు చేయడం వల్ల సోమవారం నాడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు అంతరాయం ఉంటుందని ఏడి మద్దిలేటి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. నంచర్ల స్టబుల్ టేషన్ కింద ఉన్న వివిధ గ్రామాల ప్రజలు రైతులు స్టబుల్ స్టేషన్ లో మరమ్మతులు చేస్తున్నందుకు కరెంటు అంతరాయం ఉంటుందని వారు తెలిపారు. ఇట్టి విషయం ప్రజలందరూ రైతులందరూ దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించగలరని వారు తెలిపారు.

# యువత విచక్షణతోనే ప్రగతి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి):** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే భవిత ఉన్నతంగా ఉంటుందని,తద్వారా ప్రగతి ఉన్నతి సాధ్యం అని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత 18 ఏళ్లకే ఓటు వేయాలి అని కాస్తో..కూస్తో.. ఆలోచించి వేస్తున్నట్టే..జీవితం లో దురలవాట్లు ఎటు దారి తీస్తాయో అని కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు విద్యార్థి దశలో తెలిసో,తెలియకో పొగాకు ఉత్పత్తుల కు, దురలవాట్లకు ఆకర్షితులై ఆ తర్వాత జీవితాంతం సిగరెట్, బీడీ గుట్కా ల వ్యసనానికి బానిసలు అవుతున్నారని రఘునందన్ ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితుల సాయం తో.. వారి సలహా తో జీవితం లో బాగు పడేలా..గొప్ప గొప్ప ఆలోచన కు బీజం పడాలే తప్ప..వ్యసనాలకు బానిసలు అయ్యేలా దోస్త్ లు తమ స్నేహితుల ను రెచ్చగొట్టవద్దని రఘునందన్ హితవు చెప్పారు.ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని "మా స్నేహితుడు మంచి స్థితి లో ఉన్నాడు"అని గర్వపడేలా జీవితాలను తీర్చి దిద్దుకోవాలి అని రఘునందన్ యువత కు దిశ నిర్దేశం చేశారు.రఘునందన్ సమాజ హిత కృషి అసాధారణ మైనదని అటు ఉద్యోగం చేస్తూ..ఇటు సమాజ హితం కోసం పాటు పాడటం అభినందనీయం అని మక్తల్ కు చెందిన రాకేష్ అన్నారు. రఘునందన్ సేవలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావాలని కోరుతూ.. మక్తల్ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసాక శాలువ తో సత్కరించారు.

# దంచికొట్టిన వాన...

**నర్వ మే - 18 ప్రజా జ్యోతి :** ఒక్కసారిగా ఆకాశం అంతా మబ్బు పట్టింది...ఆదివారం 4 గంటలకే చీకట్లు కమ్మేసింది....కాసేపటికే పెద్ద ఎత్తున వర్షం పడింది..ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది.అయితే సాయంత్రం ఊహించని రీతిలో అకస్మాత్తుగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. సుమారు రెండు గంటల పాటు దంచి కొట్టింది.. చిరుజల్లులు ఆరంభమవడంతో జనం పెద్దగా లెక్క చేయలేదు...ఆదివారం కావడంతో ఉదయం పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు వెళ్లి రావడం తోపాటు సాయంత్రం సరదాగా పల్లె ప్రజలు,నగర వాసులంతా బయటకు వచ్చేశారు.పెద్ద ఎత్తున వర్షం పడడంతో దిక్కుతోచక ఎక్క డికక్కడ పెద్ద ఎత్తున జనం గుమి గూడిపోయారు.వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన వారు ఒక్కసారిగా కురిసిన వర్షంతో తడిసి ముద్దయ్యారు.సాయంత్రం నాలుగు గంటల నుంచి వర్షం పడింది.ఉరుములు,మెరుపులు తేడా లేకుండా వాతావరణం మారిపోయి ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో ప్రజలు పరుగులు పెట్టారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు రోడెక్కింది.భారీ వర్షానికి నారాయణ పేట జిల్లా నర్వ మండలం లోని పలు గ్రామాల్లో రైతులు పరుగులు పెట్టారు.సాయంత్రం ధాన్యం పొలంగట్ల వెంబడి సర్దుకునే సమయంలో భారీ వర్షం పడడంతో చాలా చోట్ల రైతులు టార్పాలిన్లు కప్పుకు నేందుకు పరుగులు తీశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసినా ఇలా ఆకస్మికంగా వర్షం పడుతుందని ఊహించలేదు.



## పుట్టిన గడ్డ కల్వకుర్తి అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి



**కల్వకుర్తి, మే 18 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి ప్రాంతానికి ఇద్దరు ఎమ్మెల్యేలమని చెప్పుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిలో మాత్రం ఒక్కరు కూడా ఎమ్మెల్యేగా లేనట్టుగా మాజీ జెడ్పిటిసి విజిత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అమ్రాబాద్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆలోచన చేసుకోవాలన్న మాజీ జెడ్పిటిసి అన్నారు 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపలి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు.ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు. జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు. కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కూడా ఒక మెడికల్ కాలేజ్, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ని కూడా మంజూరు చేయాలి అదేవిధంగా వెల్దండ మండలానికి ఒక డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలి అన్నారు. తల్లి రుణం తీర్చుకోవడానికి అందరికీ అవకాశం రాదు ఈ గడ్డపై పుట్టిన ప్రాంత వాసిగా మీకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆకలి చావుల జిల్లాగా వలసల జిల్లాగా ఉన్నటువంటి పాలమూరు జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లాకు ఆదర్శంగా మార్చడానికి మీకు అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంత వాసుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అభివృద్ధి చేసి రుణం తీర్చుకోండి అని అన్నారు అదేవిధంగా జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.



## సాయి ఫైనాన్స్ బాధితులకు అండగా ఉంటా

**వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి):** రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యే ని కలిసి సమస్యను వివరించారు. 32మందికి సంబంధించి 1కోటి 32 లక్షల రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మార్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్సు పేరా నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాళ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, పబ్బతి మల్లేష్ బాలచంద్రయ్య, కాళ్ల సాయమ్మ, కాళ్ళ శివుడు, గోపాల బుడ్డయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా..!

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై కేసీఆర్, కేటీఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి):** భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా, మనోపాడు మండలం, సందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్లపై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసులు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు. భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై మొసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడొద్దని ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ మే 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌరగిరి జల వికాస పథకాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రారంభించేందుకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, దామోదర రాజనర్సింహా జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, , దుద్దిళ్ళ శ్రీధర్బాబు, తుమ్మల నాగేశ్వర రావు, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, హాజరవుతున్నారని అందుకు పూర్తి స్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలం మాచారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు రానున్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా పూర్తి స్థాయిలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఈ విషయంలో అధికారుల సమన్వయంతో అన్ని రకాలు పూర్తయినట్లు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మాచారంలో జరుగుతున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, లకు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లను మంత్రికి కలెక్టర్ బాదావత్ సంతోష్, వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల ప్రాంతంలో మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌరగిరి జల



వికాస పథకాన్ని ప్రారంభించనున్నందున అందుకు తగినట్లుగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముఖ్యమంత్రి వచ్చే హెలీప్యాడ్, సభావేదిక నుంచి మొదలుకొని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా సంసిద్ధం చేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రారంభించనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిర సౌరగిరి జలవికాస పథకం ప్రారంభానికి సోమవారం ఉదయం.11, గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కూడా వస్తున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది గత వారం రోజులుగా ప్రణాళికబద్ధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాచారంకు వచ్చినప్పటి నుంచి సభ పూర్తయి తిరిగి వెళ్ళేంత వరకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ సభా ప్రాంగణాన్ని, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గిరిజనులను సభావేదిక వద్దకు తీసుకెళ్లే తీసుకు వెళ్ళనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకం గిరిజనుల, భూముల అభివృద్ధికి, సాగునీటి సదుపాయాలను మరింత మెరుగుపర్చడంతో పాటు జీవనోపాధికి ఉన్నత స్థితికి ఎంతో దోహదపడుతోందని ఇది ఎంతో ఆనందకరమని జిల్లాకలెక్టర్ తెలిపారు. గిరిజనుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసేలా చేపట్టే ఈ పథకాన్ని రూ. 12,600 కోట్ల వ్యయంతో నాగర్కర్నూల్ జిల్లాలో మొదటిసారిగా ప్రారంభించడం చిరస్థాయిగా నిలిచిపోతుందని... అదే సమయంలో గిరిజనులకు అన్ని రకాలుగా లబ్ది జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకం కింద మొత్తం 6 లక్షల ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూములు ఈ పథకానికి ఎంపిక కావడం వల్ల 2.10 లక్షల మంది గిరిజన రైతులు లబ్ధిపొందుతారని ఈ విషయం ఆనందకరమని ఇది ప్రతి ఒక్కరూ ఆనందించాల్సిన విషయమని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం ప్రణాళికబద్ధంగా సమన్వయంతో వారికి అప్పగించిన పనులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించారని... ఈ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, తో పాటు తాను సైతం నిరంతరం పర్యవేక్షించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు సంబంధించి పోలీసు అధికారుల తోడ్పాటు కూడా ఎంతో ఉందని... బందోబస్తు ఏర్పాట్లు జిల్లా పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందని అందుకు సంబంధించిన ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు.



## ఎయిడ్స్ వ్యాధి మృతులకు సంఘీభావ ర్యాలీ

నాగర్ కర్నూల్, మే 18 ప్రజా జ్యోతి : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారి స్మారకార్థం అంతర్జాతీయ కొవ్వొత్తుల స్మారక ర్యాలీ నిర్వహించారు.ప్రతి సంవత్సరం మే నెల మూడో ఆదివారం రోజు హెచ్ఐవి /ఎయిడ్స్ తో చనిపోయిన వారి స్మారకార్థం,సంఘీభావం కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మృతుల సంఘీభావ నిమిత్తం మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో దిశా క్లస్టర్ మేనేజర్ రమేష్,డిపిఎంవో సుకుమార్ రెడ్డి,జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ సురేష్ కుమార్,ఐ సి టి సి కౌన్సిలర్ శివశంకర్, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలైన ఎం ఆర్ డి ఎస్ మరియు వై ఆర్ జి కె బృంద సభ్యులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ లో భారీ వర్షం

-జలమయమైన రోడ్లు -పొంగి పొర్లిన డ్రైనేజీలు



నాగర్ కర్నూల్, మే 18 ప్రజా జ్యోతి: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకే ఒక్కసారిగా ఆకాశంలో మబ్బు కమ్ముకుని పెద్ద ఎత్తున వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండకాసి సాయంత్రం ఊహించకుండా అకస్మాత్తుగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు.సుమారు గంట పాటు వర్షం దంచి కొట్టడంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమై డ్రైనేజీలూ పొంగి పోర్లడంతో వర్షపునీరు రోడెక్కింది.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గ్రామాలలో ఆరబోసిన ధాన్యం భారీ వర్షం పడడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.



## రైతులను నట్టేట ముంచుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాల అక్రమాలు

పరిగి, మే 17 : (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో వడ్లు కొనుగోలు ప్రక్రియలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు అని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ఆరోపించారు. ఒక్కో క్వింటాల్ వడ్లపై అక్రమంగా 5 కిలోల వరకూ తరుగుతుండగా, అధికారుల అనుమతి లేకుండా వడ్లు తూర్పర చేయడం, హమాలీ పేరిట ప్రభుత్వం నిర్ణయించకుండా రూ.35 వసూలు చేస్తూ రైతులను భాధిస్తున్నారని తెలిపారు. వడ్లు కొనుగోలు ప్రక్రియలో తారతమ్యాల వల్ల ఆలస్యం జరుగుతూ, ఇటీవల వర్షాలతో వడ్లు తడిసి పాడవుతున్నాయన్నారు. తూకం విషయంలో అస్పష్టత ఉందని సపిపియం కుల్కచర్ల ఒక గన్నీ బ్యాగ్ 41.600 నుండి 42 కిలోలుగా తూకం చేస్తున్నామంటూ చెబుతుండగా, డిఎస్ఒ వికారాబాద్ మాత్రం 40.600 కిలోలే ప్రభుత్వం ఆమోదించిన ప్రమాణమని స్పష్టం చేశారని వెల్లడించారు. ఏపిఓ కుల్కచర్ల మేము ఖచ్చితంగా 41కిలోల 600 గ్రాములు తూకం చేస్తాము అని కరాఖండిగా చెప్తున్నారు. ముఖ్యంగా, ఐకెపి తోపాటు పిఏసిఎస్ కేంద్రాలను నడిపే వ్యక్తులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసమే వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఎక్కువ తూకం చేయడం ఇది రైతులకు నేరుగా నష్టాన్ని కలిగిస్తూ, మిల్లర్లకు పరోక్షంగా లాభాలు చేకూరుస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకూ రైతుల దగ్గర నుంచి ఎక్కువగా ఎన్ని కిలోల వడ్లు తూకం వేసారు ఆ మొత్తాన్ని రైతులకు తిరిగి చెల్లించాలి. ఈ విషయమై హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ అక్రమాలపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం జరగాలని సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పాతర్ చేడ్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

నర్వ మే - 18 ప్రజా జ్యోతి : నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని పాతర్చెడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వేసవి శిబిరాలు ఆదివారం ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణయ్య,ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో సుమారు వందమంది పాల్గొన్నారు. వీరికి చెస్సు,హ్యాండ్ రైటింగ్, క్రాఫ్ట్,డ్రాయింగ్, కంప్యూటర్, యోగ,మెడిటేషన్ లను నేర్పించడం జరిగింది.ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు బోధన చేసిన వారు విశ్వచరణ్, నరేష్, రాములు, రామాంజనేయులు విద్యార్థులకుకాంపిటీషన్ పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు గ్రామస్తులు లంకాల మహేష్,శ్రీనివాస్ గౌడ్,రాఘవేందర్ గౌడ్, శివప్ప, కొండన్న,గ్రామ యువకులు డి వెంకటేష్ ,కే కురుమూర్తి, కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.



## పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా నీరటి అనసూయ

పరిగి, మే 18 : (ప్రజాజ్యోతి): రూఖాన్పేట్ సర్పంచ్ నీరటి అనసూయ పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూఖాన్పేట్ సర్పంచ్ గా అందరికీ సుపరిచితునిగా మహిళ ప్రజా ప్రతినిధిగా కార్యకర్తగా పరిగి మండలంలో తనకంటూ వ్యక్తిగత గుర్తింపు తెచ్చుకున్నారు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి సాధారణ గృహిణి, రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తన వంతుగా పార్టీ పదవులకు వన్నె తెస్తూ పార్టీ సంస్థాగత విషయాల్లో కూడా తన సొంత మార్కు తో ఎదుగుతూ వచ్చారు. భారతీయ జనతా పార్టీ నాయకురాలిగా మహిళా మోర్చాలో జిల్లా బాధ్యతలు నిర్వహించి నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలి గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నీరటి అనసూయ మాట్లాడుతూ నాకు పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులకి, జిల్లా కార్యవర్గ సభ్యులకు అలాగే పరిగి అసెంబ్లీ సీనియర్ నాయకులు ముఖ్యమైన నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీని సంస్థాగతంగా బలపరచడంతో పాటు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని పార్టీకి విధేయతగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తానని తెలియజేశారు.

## ఇందిరానగర్ లో రామ మందిరం పునర్నిర్మాణం

-ఈనెల 30న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

-రెండు లక్షలు విరాళం ప్రకటించిన డాక్టర్ సంపత్ కుమార్

-ఆలయ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు రూ 50 వేల విరాళం

తాండూర్ మే 18ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం ఇంద్ర నగర్ లో ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీ రామా మందిరాన్ని పునర్నిర్మాణం చేయడం కోసం పలువురు రామ భక్తులు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రామ మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేసిన భక్తులు పురాతన ఆలయం వద్ద నూతన అంగుళాలతో ఆలయాన్ని పునర్ నిర్మిద్దామని నిర్ణయించినట్లు చెప్పారు. రామ మందిరం నిర్మిద్దామని నిర్ణయించిన తొలి భూమి పూజ రోజునే శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ ను సంప్రదించగా తన వంతు సహాయంగా శ్రీరామ మందిరం పునర్నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయల విరాళం అందజేస్తానని ప్రకటించినట్లు వెల్లడించారు. అలాగే ఇంద్ర నగర్ కు చెందిన గోపి (వెల్డర్) అనే వ్యక్తి ఆలయ నిర్మాణం కోసం తనవంతుగా రూ 50వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. ఈ నెల 30న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు, రామభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.అదేవిదంగా ఆలయ నిర్మాణం కోసం తమ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ తరపున భక్తులకు విన్నవించారు.



## పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ ఆధ్వర్యంలో... మండల నూతన కార్యవర్గం ఏర్పాటు కొరకు సమావేశం

**పరిగి, మే 18 : (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు పరిగి మండల బీజేపీ నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ ను శాలువాతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజాశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల క్రియాశీలా సభ్యులకు తగు సలహాలు సూచనలు ఇస్తూ మండలం లోని కార్యకర్తలు ఎక్కడ కుడా విభేదాలకు తావు కుండా రాబోవు స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయితీలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పోటీ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, ఉపాధ్యక్షులు రాము యాదవ్, కార్యదర్శి పెంటయ్య, కన్వీనర్ నరసింహా, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు జనార్దన్ రెడ్డి, అశోక్, రమేష్, భీమయ్య, కృష్ణ, మల్లేష్, టీ. నర్సిములు, మండల నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కనీస వేతనాలు అమలు చెయ్యాలి. కార్మికులకు కనీస వసతులు కల్పించాలి.12గంటల పనివిధానం రద్దు చెయ్యాలి.

**మోమిన్ పెట్ మే 18 (ప్రజాజ్యోతి ):** నేడు వికారాబాద్ జిల్లా లోని మోమిన్ పేట్ మండల పరిధిలోని %ఎఱబ% బృందం,పెన్నార్,కార్తికేయ వాల్ట్ గ్రీన్ తదితర కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు సెక్యూర్టీ గార్డులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కంపెనీలో కనీస వేతనాలు అమలు చేయడం లేదు. యాజమాన్యాలు కార్మికులతో 12గంటల పని చేయిస్తున్నారు. లేబర్ చట్టాలు అమలు చెయ్యడం లేదు. కంపెనీ పనిప్రదేశంలో కనీస సౌకర్యాలులేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కో కంపెనీలో 100నుండి 300వందల వరకు లోకల్ ఇతర రాష్ట్రాల కార్మికులు పనులు చేస్తున్నారూ, వేతనాలు 12వేల నుండి18వేల వరకు జీతాలు ఇస్తూ12గంటల డ్యూటీ లు చేస్తున్నారు. కనీసవేతనాలు26నుండి 32వేలు అమలుకావడం లేదు.జిల్లా కలెక్టర్ లేబర్ అధికారులు జిల్లాలో ఉన్నఆయాప్రాంతాల్లో ఉన్న కంపెనీలో పనులు చేసుకున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపట్టాలని %ఎఱబ% యూనియన్ గా డిమాండ్ చేస్తున్నము. లేనిచో పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో %ఎఱబ% జిల్లా నాయకులు మసయ్య బాబుఆనంద కార్మికులు పాల్గొన్నారు




## అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ భరోసా

**కిష్టయ్య కూతురు వైద్య విద్య కోసం ఆర్థిక సాయం అందజేత**

**మర్కూక్ మే 18(ప్రజాజ్యోతి ):** ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి తన సహాయాన్ని కొనసాగిస్తూనే ఉన్న కేసీఆర్ ఆదివారం నాడు బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారిని ఎర్రవెల్లి నివాసం లో అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్ర సాధనకోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని అన్నీ తానై కేసీఆర్ గారు ఆదుకుంటున్న విషయం తెలిసిందే. కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కేసీఆర్ గారు ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైద్యవిద్య లో ఆసక్తికనబరిచిన ప్రియాంక ను ఇప్పటికే కేసీఆర్ గారు, ఎంబీబీఎస్ చదివించారు. ఎంబీబీఎస్ పూర్తిచేసుకుని పి జి చేస్తున్న డా. ప్రియాంక చదువుకు కావలసిన ఆర్థిక సాయాన్ని నేడు కేసీఆర్ గారు కిష్టయ్య భార్యా పిల్లలకు అందించారు. కాగా... అమరుడు కిష్టయ్య కుమారుడు రాహుల్ వివాహం నిశ్చయమైన విషయాన్ని ఈ సందర్భంగా తెలుసుకున్న కేసీఆర్ గారు సంతోషం వ్యక్తం చేసారు. కిష్టయ్య కుటుంబానికి తన సంపూర్ణ సహకారం ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందని భరోసా ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీ ర్వదించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**

**యాలాల్ మే 18 ప్రజా జ్యోతి :** యాలాల మాజీ సర్పంచ్,సిద్రాల సులోచన శ్రీనివాస్ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్,సారికల వివాహ రిసెప్షన్ కొకట్ వెంకోబా గార్డెన్లో లో రాత్రి ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,కాంగ్రెస్ టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు పి ఐ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,యాలాల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు.



## దేవాదాయశాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**రాయపోల్ మే 18 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొన్న ప్రారంభమైన సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణకు ఆహ్వానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని,దళితుడైనందుకే యంపిని అవమానించారని వెంటనే నిర్లక్ష్యం వహించి,వివక్షత చూపించిన దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి గజ్వేల్ లో మండల అధ్యక్షులు ఈశగారి చంద్రంతో ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు జరిగిన అవమానం మేము దళిత జాతికి జరిగిన అవమానంగానే భావిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోటోకాల్ విషయంపై మరియు ఫ్లెక్సిలో యంపి పోటో లేకుండా చేయడం బాధకరమన్నారు. యంపిని నిర్లక్ష్యంగా, వివక్షత కనబరచారన్నారు. యంపికి జరిగిన అవమానంపై మంత్రి శ్రీధర్ బాబు మరియు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ,శ్రీమతి శైలజ రామయ్యార్



%ఇూూ% ,ముఖ్య కార్యదర్శి దేవాదాయశాఖ దీనికి పూర్తి బాధ్యత వహించాలని, యంపీకి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**నంగునూరు( ప్రజా జ్యోతి ):** నంగునూరు మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ గోపురము నిర్మాణ కొరకు 1,00,000 లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి రెడ్డి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు రెడ్డి సంఘం లో ప్రత్యేక సమావేశంలో పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అలాగే ఇంత ఆత్మీయంగా నన్ను మీరందరూ ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు మీ అందరికీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి శక్తిని ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్న అని తెలిపారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అని తెలిపారు. నల్ల పోచమ్మ ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డి సంఘం సభ్యులు శ్రీ మహంకాళి అమ్మవారి గోపురం నిర్మాణం కొరకు తమ వంతుగా లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోధుమకుంట మల్లారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు పందిళ్ళ రాంరెడ్డి రవీందర్ రెడ్డి,వప్పు రాజి రెడ్డి,సంతోష్ రెడ్డి, రజినీకర్ రెడ్డి,వెంకట్రామ్ రెడ్డి మోహన్ రెడ్డి,భూపాల్ రెడ్డిభాస్కర్ రెడ్డి, మడప బాల్ రెడ్డిధర్మ రెడ్డి రామచంద్ర రెడ్డికిషన్ రెడ్డి,దుర్గ రెడ్డి,రాజి రెడ్డి చిన్న రవి రెడ్డి పాల్గొన్నారు



# చెట్టుమీద పిడుగు పడి ఇద్దరు పిల్లల మృతి

**తూప్రాన్ ప్రజా జ్యోతి మే 18 :** పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన తూప్రాన్ మండలం పడనపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి తూప్రాన్ మండల పరిధిలోని పడాలపల్లి గ్రామ శివారులో శనివారం భారీ వర్షంతో పాటు పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందగా మరొకరికి గాయమైంది. పడాలపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్(15), యశ్వంత్(13) గ్రామంలో ఉన్నటువంటి కుంట వద్ద పిల్లలతో క్రికెట్ ఆడుకుంటుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో చిన్నారులు చెట్టు కిందికి వెళ్ళగా, అదే సమయంలో చెట్టుపై పిడుగుపడడంతో చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో 1992-93 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 33 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తమతోపాటు చదువుకుని మాసబ్ ట్యాంక్ కార్పొరేటర్ సర్ఫరాజ్ ,డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్ జుల్ఫికర్, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్, జనార్దన్ ,శంకర్ రెడ్డి, రంగాచారి ,శంకర్ రావు విద్యార్థులు సోలాపూర్ రాజు, మాణిక్యం, సక్రు, మోహన్ ,శ్రీనివాస్, సాయిలు, రాములు ,బస్వరాజ్ ,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**అందుబాటులో ఉండి సేవలందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలి**

**వార్డులు, గదుల పరిశీలన అందిస్తున్న సేవలపై ఆరాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి) 18 మే :** జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని?



గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజక వర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాట

**-అజీజ్ నగర్ లో అక్రమ నిర్మాణాల జోరు...ఆపేవారే లేరు !**

**-బాధ్యత మరిచి వంత పాడుతున్న సంబంధిత అధికారులు**

**-111జీవో నిబంధనలను తుంగలో తొక్కుతూ పెద్ద పెద్ద కన్వేన్షన్లు కడుతున్నారు**

**-అయినా...నాకేం పట్టింది నా జేబు నిండితే చాలు అన్నట్లుగా అధికారులు...!**



**చేవెళ్ల** :సామాన్యుడు ఏదైనా ఒక ఇల్లు నిర్మించాలంటే ఎన్నో అనుమతులుండాలని నీతులు చెప్పే అధికారులు... అదే అంగ బలం,అర్థ బలం ఉన్న బడాబాబులు మాత్రం ఎట్లాంటి అనుమతులు లేకుండా కళ్లేదుటే ఏకంగా కన్వేన్షన్ కడుతున్న అధికారులు మాత్రం ఆడిందే ఆటగా పాడిందే పాటగా అటు వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు.వివరాల్లోకి వె ళి తే . . . వె ు ు ం ు ు నా బా ద్ మున్సిపాలిటి పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలోని సర్వే సంఖ్య 12లో అనుమతులు లేకుండా భారీ ఎత్తున కన్వేన్షన్ కడుతున్నారు.జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు పిర్యాదు చేసిన ..నాకేం పట్టింది నా జేబు నిండితే చాలు అంటూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు జేబు నిండిందే చూస్తున్నారు తప్ప అక్రమ నిర్మాణాలను నిలువరిద్దాం అనే కనీస ఆలోచన సైతం చేయటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా వెంటనే అక్రమంగా వెలుస్తున్న భారీ కన్వెన్షన్ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.